


## సబ్జెక్టుపై పట్టు ఉంటేనే విషయ పరిజ్ఞానం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 28 జూన్ , 2025 | పేజీలు : 06

'ఎంబిసి' పనుల ఆలస్యంపై

# 'ఉత్తమ్' అసంతృప్తి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్రనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండల పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలో ఉన్న ఎంబిసి లిఫ్ట్ పనులను, నక్క గూడెం లిఫ్టు ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పనుల ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పంప్‌హౌజ్ నిర్మాణం, రైతుల నుండి భూసేకరణ త్వరగా చేయాలని అదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో మానవతదృక్పదం కోణంలో ఆలోచించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రాజెక్టు ఆలస్యంపై సెంట్రల్ ఇరిగేషన్ డిజైనింగ్ ఆఫీసర్ (సిసిడివో) ఎంఎస్‌రెడ్డితో మాట్లాడారు. 45 మీ.ల లోతు తర్వాత లైమ్‌స్టోన్‌కు వచ్చే అవకాశం ఉందని సిసిఇడవో మంత్రికి వివరించారు. పంపుల కోసం ఒక్కొ పంపు పనిచేయాడానికి 16 మెగావాట్ల పవర్ కెపాసిటి అవసరమని, 21,500 హెచ్‌పి సామర్థ్యం గల పంపులు అవసరమవుతాయని, ఇందుకోసం



ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకోవాల్సి ఉందని, వచ్చే 10వ తేదీ నాటికి ప్రాజెక్ట్ డిజైన్ మారుతుందని వెల్లడించారు. 191 ఎకరాల భూసేకరణలో 53వేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ జరగడం ఒక చరిత్ర అని తెలిపారు. తదుపరి చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో రామాపురం క్రాస్‌రోడ్డు వరకు 20కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డును జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. దొండపాడు గ్రామం ఒక్కప్పుడు మారుమూల ప్రాంతం అని రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు నిర్మించి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి ప్రజల ఆస్తుల విలువలను పెంచి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే దొండపాటు1 లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి సాగునీరు సరఫరా చేశామని, 394 కోట్ల రూపాయలతో దొండపాడు 2 లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

**రెడ్లకుంటఎత్తిపోతల పథకం పరిశీలన**

**కోదాడరూరల్:** అక్టోబర్ నాటికి ఎత్తిపోతల పథకం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోదాడ మండలం రెడ్లకుంట ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి లతో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ఎక్కువ మిషనరీ, మనుషులను ఏర్పాటు చేసుకుని పనులు త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు అదేశించారు. ఇరిగేషన్ సిఈ రమేష్‌బాబు, డిఈ శివధర్మతేజ, సత్యనారాయణ, అర్అండ్‌బి అధికారి ఎస్ఈ సీతరామయ్య, డిఈ రమేష్ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలకు హాని కల్గించొద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు హోటల్స్, టీస్టాల్స్, కాఫీ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో శుక్రవారం ఫుడ్‌సేఫ్టి అధికారులు అకస్మికంగా తనిఖీ చేశారు. యాదాద్రి జోన్ ఫుడ్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి అదేశాలతో సూర్యాపేట జిల్లా ఫుడ్ సెఫ్టి ఆఫీసర్ ప్రభాకర్, నల్లగొండ ఫుడ్‌సేఫ్టి ఆఫీసర్ ఎన్.శివశంకర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ వెంకటపతి, శాంపిల్ అసిస్టెంట్ సంతోష్ లు తనిఖీలు చేపట్టారు. ఆహారపదార్థాల నమూనాలు స్వీకరించి టెస్టింగ్ ల్యాబ్‌లలో తక్షణ పరీక్షలు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బ్రేకరీలు, కిరాణదుకాణాలు, రోడ్డు పక్కన ఉన్న చిన్న చిన్న టీస్టాల్స్‌ను సైతం తనిఖీలు చేసి టీపౌడర్‌కు ఫిల్టర్ పేపర్ స్పాట్ టెస్ట్, నూనెను టిపిసి మీటర్ టెస్టు నిర్వహించి లోపాలను గుర్తించారు. వ్యాపారుల సమక్షంలోనే వాటిని ద్వంసం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆహారపరిరక్షణ ప్రమాణాలలో నిర్లక్ష్యం చేసి ప్రజల ఆరోగ్యాలకు హని కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీర్ఘకాలికంగా ఉపయోగించడం వల్ల క్యాన్సర్ వ్యాధులకు దారి తీయవచ్చని అన్నారు. పలు దుకాణదారులపై కేసులు నమోదు చేశారు.

## అందరూ కలిసికట్టుగా ఉండాలి

**శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**ప్రజాపక్షం/మర్రిగూడ:** గ్రామాలలో చేసే అభివృద్ధి శాశ్వతంగా ఉండాలంటే గ్రామస్తులందరూ ఏకతాటి పైకి వచ్చి ఒకరినొకరు సహకరించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలం ఎర్రగండ్ల పల్లి గ్రామానికి చేరుకొని గ్రామం మొత్తం కలియతిరిగారు. కరెంటు లూస్ లైన్స్ గృహాలకు దగ్గరగా ఉండడంతో వాటిని వెంటనే మార్చాలని ఏఈ కి చెప్పారు.. గ్రామాలలో పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్లు డ్రైనేజీ కరెంట్ పోల్స్, కరెంటు లైన్స్ , త్రాగునీటి పైపు లైన్ లను శా)యంగా పకడ్బందీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ వాతావరణం ఉట్టి పడాలంటే గ్రామంలో గ్రామ పరిసరాలలో వీలైనన్ని మొక్కల్ని నాటాలన్నారు. గల్లి గల్లి తిరుగుతూ ఎటువంటి సమస్యలు ఉన్నాయో ప్రజలని అడిగి తెలుసుకున్నారు.మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు కానీ నిరుపేదల ఇళ్లలోకి వెళ్లి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.విలేజ్ మ్యాప్(గ్రామ న) ను ముందు పెట్టుకొని చుక్క మురుగునీరు నిలవకుండా డ్రైనేజీ సిస్టం ని అభివృద్ధి చేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. అయన వెంట మండల ముఖ్య నాయకులు, ఎర్రగండ్లపల్లి గ్రామ ముఖ్య నాయకులు, గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన అద్భుతం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ఆవిష్కరణల ప్రదర్శనను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాలు గల ఉత్తమ మానవ వనరుల ఉత్పత్తి లక్ష్యంగా దిశగా పయనానికి నేటి వైజ్ఞానిక ప్రదర్శన ఒక నిదర్శనం అని అన్నారు. విద్యార్థులు తమ అధ్యాపకుల ప్రోత్సాహంతో చేసిన ఆవిష్కరణలు వారి సున్నితత్వానికి సామాజిక స్పృహ కు ధర్మం అన్నారు. సువిశాలమైన ఎంజియు ప్రాంగణంలో కాలుష్యం లేని వాహనం కోసం వెతుకులాడే ప్రయత్నంలో ఇంజనీరింగ్ విద్యార్థులు , అధ్యాపకులు తామే స్వయంగా రూపొందించగలమని ముందుకు వచ్చిన దరిమిలా విశ్వవిద్యాలయం 3.5 లక్షల ఆర్థిక సహకారంతో ఎనిమిది మంది సామర్థ్యం గల సోలార్ క్యాంపస్ కార్ట్‌ను రూపొందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. నాల్గు గంటల పూర్తి రీచార్‌తో 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చునని, అధునాతన వాహనాల్లో ఉండే సౌకర్యాలను కల్పించడంలో విద్యార్థులు పడిన తపన స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. విశ్వవిద్యాలయం రాబోవు రోజుల్లో మరిన్ని ఆవిష్కరణలకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్యాంపస్ కార్డుతో పాటు ఆటోమేటిక్ ఫ్లోర్ క్లీనర్ ,వాయిస్ కంట్రోల్ స్మార్ట్ డస్ట్ బిన్ పోటోగ్రాఫిక్ క్లాక్, విసిఆర్ బెస్ట్ రిఫ్రిజిరేటర్, ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టం. ఆటోమేటిక్ కూలర్ కంట్రోల్ సిస్టం, ఎస్ప్రెస్ కాపీ మేషిన్, ఎలక్ట్రిక్ స్కూటర్, సోలార్ గ్రాస్ కట్టర్, అంబులెన్స్ డ్రైవర్స్‌కు




ఉపయోగించే సిగ్నలింగ్ , ఎలక్ట్రిక్ స్కూటర్, క్వాడాప్టర్ డ్రోన్, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం, ఎస్ప్రెస్ కాఫీ మెషీన్, సాఫ్ట్వేర్ ఆధారిత ప్రాజెక్ట్ అయిన టమాటో క్వాలిటీ అప్లికేషన్, హార్ట్ డిసిస్ ప్రేడిక్షన్, వీల్ డిఫెక్ట్ ప్రెడిక్షన్, స్కిన్ క్యాన్సర్ డిటెక్షన్ వంటి ప్రాజెక్టులను రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించి వారిచే ఆవిష్కరణలకు కృషిచేసిన అధ్యాపకులను ఉపకులపతి అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ఆచార్య రేఖ, టి మౌనిక, కే అవినాష్, డా ఎం జయంతి, వై నాగరాజు , జి మారేశ్వరరావు, ఎం జ్యోతి రాణి, డి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనిట్ పరిశీలన



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా విభాగంలో మహిళా సంఘాలలో బ్యాంకు లింకేజీ, పీఎం విశ్వకర్మ రుణాలు తీసుకోని యూనిట్ ఏర్పాటు చేసుకున్న వారి వద్దకు శుక్రవారం నల్లగొండ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కోటేశ్వర్‌రావు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు తయారు చేసి ఉత్పత్తులపై వారి షాపు పేరు వారి బ్రాంఛ్ ఉండే విధంగా స్టిక్కర్లు, ప్యాకింగ్ అమర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా ఇంకా యూనిట్ బలోపేతం కావడానికి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఇంకా నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇప్పించి సంఘాల బలోపేతానికి రుణాలు అందించి సహాయపడుతానని అన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఐక్కయ్య, సీవో వెంకటేశ్వర్లు, సతీష్, సంఘ సభ్యులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



ప్రజాపక్షం/మోతె: పూర్వ విద్యార్థులు మంచానికే పరిమితమైన తమ మిత్రురాలికి శుక్రవారం ఆర్థికసాయం అందించారు. మునగాల మండలం నర్సింహుల గూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ మిత్రురాలు మోతె మండల నామవరానికి చెందిన గద్దం సంధ్య గుండె ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారని తెలుసుకొని రూ.41వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించి బాసటగా నిలిచారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మాతోని విద్యనభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులకు ఏవిధమైన ఆపద వచ్చిన ఇదే విధంగా సాయం చేసేందుకు ముందుకు వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగులమీరా, సతీష్, లక్ష్మి నారాయణ, వీరబాబు, మధుసూదన్, రఫీ, ఉప్పలచారి, సరిత, నాగమణి, ఉపేంద్ర, స్వరూప పాల్గొన్నారు.

## 'వే' బ్రిడ్జిని ప్రజలు, రైతులు వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/చండూరు: చండూరు మున్సిపాలిటీ పట్టణంలోని పడమటితాళ్ళ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించి ఏర్పాటు చేసిన పందుల సత్యంగౌడ్ రైతన్న ధర్మకాంటను శుక్రవారం బిజెపి జాతీయ నాయకులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎనభై టన్నుల వరకు తూకం లెక్కించగలిగే ఈ వేబిడ్జి ని ప్రజలు ,రైతులు , వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వేబిడ్జి ప్రాతంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు మాదగోని శ్రీనివాస్ గౌడ్ , పిల్లి రామరాజు యాదవ్ , పోతెపాక సాంబయ్య, దూడల బిక్షంగౌడ్ , కోమటి వీరేశం , మంచుకొండ చిన్న బిక్షమయ్య , కాంగ్రేస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ,మాజీ సర్పంచ్ మేకల వెంకన్న, నకిరేకంటి లింగస్వామి ,బొడ్డు సతీష్ , డాక్టర్ నాగిల్ల నర్సింహ్మా , బొబ్బల మనోహర్‌రెడ్డి , పిన్నింటి నరేందర్ రెడ్డి ,బోడ ఆంజనేయులు ,అశోక్ గౌడ్ , సముద్రాల వెంకన్న, భూతరాజు శ్రీహరి , అన్నెపర్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు సకాలంలో పేమెంట్ చెల్లించాలి



ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి: జిల్లాలో సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులకు ఫెయిల్ అయిన వాటికి పూర్తి నష్టపరిహారం చెల్లించాల్సిందేనని అలాగే చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో కంపెనీలే పూర్తి బాధ్యత వహించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ డిమాండు చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులపై అనేక రకాలుగా కంపెనీలు సీడ్ ఆర్గనైజర్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించి, చట్ట ప్రకారం జీఓటి ఫలితాల పూర్తి బాధ్యత కంపెనీలే భరించాలని డిమాండు చేశారు. విత్తనపత్తి గత సంవత్సరం పంటకు ఇప్పటిదాకా రైతులకు పేమెంట్ చెల్లించకుండా రైతులకు నిండా ముంచుతున్నారని, దశాబ్దాలుగా విత్తనపత్తి ని సాగు చేస్తున్న రైతులపై నానాటికి మధ్య దళారుల దోపిడి పెరుగుతోందని, ఈ దోపిడిని వలన రైతు అనేక రకాలుగా నష్టానికి గురై మోసపోతున్నారని తెలిపారు. రైతులకు, కూలీలకు ఉపాధి కల్పిస్తున్నామని భ్రమలో ఆర్గనైజర్లు అపోహలు సృష్టిస్తున్నారే తప్పా వాస్తవానికి ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, రైతులకు జీవోటి ఫలితాలలో ఫెయిల్ కాకున్నా అయినట్లు నిర్ధారించి, రైతులకు అప్పులను చూపుతూ దౌర్జన్యంగా వారి భూములను ఆక్రమించుకుంటున్నారని అన్నారు. గత సంవత్సరాల నుండి ఇప్పటివరకు పంట ఇచ్చి ఆరు నెలలు కావొస్తున్నా ఇప్పటిదాకా పేమెంట్ చేయకుండా నీరుగారుస్తున్నారని తెలిపారు. కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలని, పెట్టుబడి సాయంగా లక్ష రూపాయలు వడ్డీ లేని డబ్బులను రైతుకు అందజేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి విత్తనపత్తి కంపెనీలు వేరే ప్రాంతానికి తరలిపోతాయని రైతులకు ఆర్గనైజర్ అపోహాలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయంపై రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మాత్రమే విత్తన పత్తి నాణ్యతతో వస్తుందని అన్నారు. విత్తనపత్తి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆయా కంపెనీలు ఆర్గనైజర్లు రైతులకు న్యాయం చేయకపోతే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా రైతులందరితో కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గద్వాల నుండి హైదరాబాదుకు పాదయాత్ర చేపడతామన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్‌బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న, గద్వాల మండల నాయకులు, గౌని, శ్రీనివాస్ యాదవ్, గట్టు మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు, విష్ణు, నాయకులు మునెప్ప, దయాకర్, గోపాల్, అమరేష్, దొడ్డన్న, సురేష్, గోపాల్, ఆశన్న, భంగి పరుష, కృష్ణ, సామియేల్ ఉన్నారు.

## హుజూర్‌నగర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. వస్తువులు బూడిదపాలు

### దాతలు ఆదుకోవాలని కోరుతున్న నిరుపేద దంపతులు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంలోని చింతల బజారులో ఒక ఇంట్లో విద్యుత్ షాట్ సర్క్యూట్ తో టిబి,ఫ్రిజ్,గ్యాస్,వంట సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణం లోని చింతల బజారులో ఎన్నో ఏళ్ళుగా బానోతు శంకర్ నాయక్ విజయ దంపతులు ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటున్నారు. రోజు మాదిరిగానే శంకర్ నాయక్ దంపతులు తమ ఇంటికి తాళం వేసి ముగ్గురు పిల్లలను తీసుకొని కూలీ పనులకు వెళ్ళారు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో శంకర్ నాయక్ ఇంట్లో నుండి పొగలు, మంటలు రావడం గమనించిన చుట్టుపక్కల ఇండ్లల్లో నివసించే వారు శంకర్ నాయక్‌కు ఫోన్ చేసి విషయం తెలియజేయడం జరిగింది. హుటా హుటిన తమ ఇంటికి వచ్చిన శంకర్ నాయక్ దంపతులు ఇంటి తాళం తెరిచి చూడగా ఇంట్లోని వస్తువులన్నీ కాలి బూడిద అయ్యాయి. స్థానికుల సహాయంతో విద్యుత్ ను ఆఫ్ చేసి మంటలను ఆర్పి కాలిపోయిన వస్తువులను బయటకు తీయడం జరిగిందని, తమ ఇంట్లోని టివి, ఫ్రిజ్ గ్యాస్ సిలిండర్, తినే బియ్యం,ఆధార్‌కార్డులు,బ్యాంక్ పుస్తకాలు,రూ.10 వేల నగదు,కట్టుకునే బట్టలు సహా ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయని శంకర్ నాయక్ దంపతులు తెలిపారు. అసలే రెక్కాడితేగానీ డొక్కాడని కుటుం బం విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో తమ వస్తువులన్నీ కాలి బూడిద కావడంతో శంకర్ నాయక్ దంపతులు లబోదిబోమంటున్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని ఆ నిరుపేద దంపతులు వారి పిల్లలతో కలిసి వేడుకుంటున్నారు.

## సిపిఐ రామన్నపేట మండల కార్యదర్శిగా ఉట్కూరి నరసింహ



ప్రజాపక్షం/ రామన్నపేట: సిపిఐ మండల కార్యదర్శిగా ఉట్కూరి నరసింహ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శి కల్లెం రామచంద్రన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన పేదవారందరికి ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## కురుమ సంఘం సభ్యత్వ నమోదు



ప్రజాపక్షం/మోటకొండూర్ : తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగం చేస్తూ త్వరగా పూర్తి చేయాలని మండలంలోని వివిధ గ్రామాల కుర్మ సంఘం నాయకులను ఆ సంఘం మండల అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ కోరారు. త్వరలో మండల వ్యాప్తంగా ఉన్న కురుమలు సభ్యత్వం తీసుకొని రాష్ట్ర కురుమ సంఘంలో భాగస్తులు అవుతూ కురుమ సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు ఐక్యంగా ఉండి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ కురుమ సంఘం అధ్యక్షుడు బాల్ల సిద్దులు, మల్ల వెంకటేష్, భూమండ్ల పరశురాములు, కురుమ యువత మండల అధ్యక్షుడు భూమండ్ల బంగారి, రేగు బాలరాజు, ఆలేటి శివకుమార్, ఆలేటి మధు తదితరులు పాల్గొన్నారు.

## 30వరకు సన్నబియ్యం పంపిణీ



ప్రజాపక్షం/యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు మరియు లబ్ధిదారులకు ప్రస్తుతం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం జూన్ మాసంతో పాటు జులై ఆగస్టు నెలలకు గాను మూడు మాసముల సన్నబియ్యం పంపిణీ జూన్ 30వ తేది వరకు పంపిణీ జరుగుతుందని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బియ్యం పంపిణీ విషయంలో తదుపరి ఎలాంటి పొడగింపు ఉత్తర్వులు లేనందున డీలర్లు అందరూ మీ మీ గ్రామాలలోని లబ్ధిదారులకు తెలియజేయగలరని, అదేవిధంగా లబ్ధిదారులు కూడా మీకు రావలసిన మూడు మాసముల సన్న బియ్యమును ఈనెల అనగా 30.06.2025వ తేది వరకు సంబంధిత డీలర్ షాపులో పొందగలరని తెలిపారు.

## సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) : భూభారతిలో సాంకేతిక సమస్యలు రావడం వల్ల రైతు లు ఇబ్బందికి గురయ్యారని సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేపల్లి గ్రామానికి చెందిన 84 సంవత్సరాల గంధమల్ల నరసమ్మ అనే వృద్ధురాలిని రెండు రోజులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకున్న భూ భారతి సాంకేతిక సమస్య. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారని ఆయన అన్నారు. ధరణి పేరుతో కేసీఆర్ తెచ్చిన రెవెన్యూ పోర్టల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మార్పుల కారణంగా సర్వర్ పని చేయడం లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు.

## రూ.16.08 కోట్లతో అభివృద్ధి పనులు





ప్రజాపక్షం/బీబీనగర్ : హెచ్ఎండిఏ నిధులతో చేపట్టిన రూ.16.08 కోట్లతో మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం మండలంలోని గూడూరు, జైనపల్లి, కొండమడుగు, మహాదేవపూర్, రాయరావుపేట, నెమరగొముల గ్రామంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేద వాడికి రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. గత ప్రభుత్వం రాజకీయ అధికారం కోసం ప్రతిపక్ష నాయకులతో పాటు జడ్జీల ఫోన్లు కుటుంబ సభ్యులకు మాట్లాడకుండా ఫోన్ టాపింగ్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమాన్ని కృషి చేస్తూ ప్రజలకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, అర్హులైన పేద లందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. అదేవిధంగా త్వరలోనే రుద్రవెల్లి, జూలూరు, జంపల్లి, సూరపల్లి, గ్రామాలకు వెళ్లే హై లెవెల్ బ్రిడ్జిలకు నిధులు కేటాయించి త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.సింగిల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పోట్టోల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ఎంపీటీసీలు బందారు ఆగమయ్య గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, తంటం భార్గవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాదేవరెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్‌కు కృతజ్ఞతలు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరిఅభివృద్ధికి నిధులు తెచ్చిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిటీ హాల్‌లో అభినందన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన హౌసింగ్ బోర్డ్ కాలనీ కోసం కోటి 50 లక్షలు మంజూరు చేపించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరికి 28. 60 కోట్లు, హౌసింగ్ బోర్డ్ కాలనీ కోటి 50 లక్షలు మంజూరు కావడం సంతోషంగా ఉందని చెప్పారు. మాజీ కౌన్సిలర్స్ కైరంకొండ వెంకటేష్, వడిచర్ల కృష్ణ యాదవ్, వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా, మాటూరి బాలేశ్వర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు నాకోటి రాము, భూపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జిట్టా యాదిరెడ్డి, సీనా రెడ్డి, సర్వేసం, ఆంజనేయులు, పాలడుగు శేఖర్, మిత్తింటి భాస్కర్, బింగి భాస్కర్, శేఖర్ రెడ్డి, రాజమౌళి, బాల మల్లయ్య, నరసింహ పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లి గ్రామ పాల సంఘం అధ్యక్షురాలిగా శారద



ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షురాలిగా గ్రామానికి చెందిన బత్తుల శారద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘ భవనంలో జరిగిన పాలక వర్గ సమావేశంలో ఎన్నికల అధికారి కందిమళ్ళ జోగా రెడ్డి సమక్షంలో ఎన్నిక కార్యక్రమం జరిగింది. శారదకు పోటీగా ఎవరు కూడా నామినేషన్ పత్రాలను దాఖలు చేయకపోవడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షురాలి పదవీ కాలం ఒక సంవత్సరం మాత్రమే ఉంటుంది. అలాగే మరో ఇరువురు సభ్యులు అచ్చిన అంజమ్మ, పోల్‌రెడ్డి శైలజలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఎన్నికైన కొత్త లింగమ్మ, రెడపాక సత్తమ్మ, రత్నం అండాలు కంకల పద్మ, గోపగోని హేమలతలు సభ్యులుగా కొనసాగుతున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు, సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

**వెలిమినేడులో...**

అలాగే మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పాల సహకార సంఘంలో ఖాళీగా ఉన్న ఇరువురు డైరెక్టర్లను పాలక వర్గ సభ్యులు నేడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొంపల్లివెంకటేష్ గౌడ్, నోమలకళమ్మలు నూతన సభ్యులుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశ్వర్లు, నాయకులు బొంతల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు..


బార్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ చిట్యాల పట్టణ కేంద్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్వహించబడుతున్న స్థానిక బార్ అండ్ రెస్టారెంట్‌పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్ ఆధ్వర్యంలో నాయకులు కమిషనర్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. రెస్టారెంట్‌లో ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండటం లేవని, ఆహార పదార్థాలలో కృత్రిమ రంగులు వాడుతున్నారని, వంట గది పరిశుభ్రంగా లేదని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే మూత్రశాల అపరిశుభ్రంగా ఉంటున్నాయని, రెస్టారెంట్ పూర్తిగా నిర్వహణ లోపంతో నిర్వహించబడుతుందని అన్నారు. బార్‌లో వినియోగదారుల నుండి అధిక ధరలను వసూలు చేస్తున్నారు తప్ప దానికి అనుగుణమైన సేవలను అందించడం లేదని వారు ఆరోపించారు. వెంటనే బార్‌ను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు గుండాల నరేష్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు స్థానిక బార్ అండ్ రెస్టారెంట్ ను తనిఖీ చేశారు. వంట గది అపరిశుభ్రంగా ఉండటాన్ని వారు గుర్తించారు. ఆహార పదార్థాలలో నాణ్యత లేదని, మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉన్నాయని వారి పరిశీలనలో తేలింది. వెంటనే శానిటరి ఇన్స్‌పెక్టర్ మేడబోయిన శ్రవణ్‌కుమార్ బార్ యాజమాన్యానికి రూ. 2000 జరిమానా విధించారు. ఇది పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఆయన వెంట అధికారి సురేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట: అంగన్‌వాడీ టీచర్లను హెల్పర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సూర్యాపేట అర్బన్ ప్రాజెక్టులో టీచర్స్‌ను వేదిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న సూపర్‌వైజర్స్‌ను వెంటనే బదిలీ చేయాలని, నెలవారి చిట్టీలు నడుపుతున్న సూపర్‌వైజర్స్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురుజీ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇన్‌ఛార్జి డిడబ్ల్యూవో అధికారికి సమ్మె నోటీస్ అందజేసి మాట్లాడారు. జూలై9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీ, ఆయాలు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్‌కు పని భారం తగ్గించాలని, అధికారుల వేదింపులను ఆపాలని, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు తాటి పాముల నాగలక్ష్మి, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెనపల్లి సుజాత, జిల్లా బాధ్యులు శారద, జ్యోతి, సావిత్రి, సునీత, గోవింద్, పద్మ, సరిత, విజయరాణి, హుస్సేని, నీలిమా పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌లు సేవలు విస్తరించాలి

### వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి




ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: లయన్స్‌క్లబ్‌లు తమ సేవలను విస్తరించాలని సూర్యాపేట వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట లయన్స్‌క్లబ్ నూతన కమిటి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లయన్స్‌క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి సహాయం చేయాలన్నారు. సూర్యాపేట లయన్స్‌క్లబ్ నందు సభ్యుల సంఖ్యను పెంచుకోవాలన్నారు. దారా కృష్ణారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సంస్థలుఅనేక సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నాయని,సూర్యాపేట లయన్స్‌కంటి ఆసుపత్రి ద్వారా తక్కువ ధరలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినదన్నారు.లయన్స్‌క్లబ్ నూతనఅధ్యక్షులుగామిర్యాల సుధాకర్, కార్యదర్శిగా గుండా లక్ష్మయ్య, కోశాధికారిగా పాశం అనంతరావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఈగా దయాకర్‌గుప్తా, యర్రంశెట్టి ఉపేందర్, జాయింట్ సెక్రటరీ చెరకు కృష్ణ, జెడ్‌సి గా లక్ష్మారెడ్డి, ఐ డోనేషన్ కమిటి సభ్యులుగా వెంపటి శభరినాథ్, మీలా వంశీలు ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్‌కంటి ఆసుపత్రి చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, చిలుకూరి రామకృష్ణ, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వరరావు, కొండా రేణుక, కొండపల్లి లక్ష్మారెడ్డి, రాజేంద్రప్రసాద్, కమాలకర్ పాల్గొన్నారు.

## చెడుదోవ పడుతున్న యువత




ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని యువత మద్యం, గంజాయి, పొగాకు లాంటి వాటికి అలవాటు పడి చెడుదోవ పడుతున్నారని, వారిని సక్రమ మార్గంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని స్థానిక సిఐ కె నాగరాజు సూచించారు. పుర ప్రముఖులతో శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువత తమ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వారిని సత్‌మార్గంలో నడిపించడానికి పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇక మీదట డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారు, బహిరంగ ప్రదేశాలలో మద్యాన్ని సేవించేవారు, వాహనాలను నడిపే మైనర్లు, అకారణంగా అర్ధరాత్రి తిరిగే వారు, గంజాయి సేవించే వారు, వాటిని అమ్మేవారు, పాఠశాల, కళాశాలల్లో ప్రేమ పేరుతో అమ్మాయిలను వేధించే వారి పట్ల ఇకపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని సిఐ అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ అమీన్ నసీహ్, స్థానిక తహసిల్దార్ కృష్ణ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, వివిధ పార్టీల నాయకులు మారగోని అంజనేయులు, జడల చినమల్లయ్య, పొన్నం లక్ష్మయ్య, జిట్ట నగేష్, గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రాంరెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, జెట్టి చంద్రయ్య, మంద సైదులు, హౌసింగ్ ఏఈ యమున, గ్రామ కార్యదర్శి రేవతి, పోలే రవి, మట్టయ్య, కూరాకుల నాగరాజు, సత్యం, రామాంజి, వినయ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో మెటీరియల్ రూమ్ సీజ్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలోని నారాయణ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు అమ్ముతున్నాన్న విద్యార్థి సంఘాల నాయకుల ఫిర్యాదు మేరకు శుక్రవారం పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందని ఎంఈవో బాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని మెటీరియల్ రూమ్‌ను పరిశీలించి విద్యార్థులకు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, టై, బెల్ట్, ఐడీ కార్డులను అమ్ముతున్నారని నిర్ధారణ చేసుకొని మెటీరియల్ రూమ్‌ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు.

## జాన్ మృతి పార్టీకి తీరని లోటు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాంనగర్‌కు చెందిన సీపీఐ నాయకుడు ఎగ్గా జాన్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జాన్ నివాసానికి చేరుకొని నివాళులర్పించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, రాంనగర్ శాఖ కార్యదర్శి ఎస్‌కె.రహీం, ఎస్‌కె.పాషా ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్‌కే మోసం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్‌కు నారగోని అంజయ్య గౌడ్ మోసం చేసారని జై బీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్, లక్ష్మీ దేవి కాల్వ మాజీ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు ఆరోపించారు. శుక్రవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నారగోని అంజయ్య గౌడ్ రెండు సార్లు పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి నుండి పోటీచేసిన బూరనర్సయ్య గౌడ్ కు మండలంలోని పలుగ్రామాల్లో ఓట్లు వేయమని చెప్పారని, లక్ష్మీ దేవి కాల్వ గ్రామ శివారు గట్టుసింగారం రెవిన్యూలో మర్ల పాయ చేరువులేకుండా చేసి అమ్మారని, ధర్మారం గ్రామ ప్రజలు నిర్ణయం మేరకు అనుమతితో నల్లమట్టి తరలిస్తుంటే నీళ్ళు ఎక్కువగా ఉండాలని చూస్తుంటే మట్టికి అడ్డంగా కొందరిని పంపి వాహనాలు ఆపిగొడవలు సృష్టింస్తున్న నారగోని అంజయ్య ఎమ్మెల్యే ఇసుకను అడ్డుకుంటే జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పై నిందలు వేసే కుట్ర జరుగుతోందని, నారగోని అంజయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కోవర్టు అని, సర్పంచ్‌గా కోట్లు సంపాదించిన అంజయ్య గౌడ్ ఇసుక వ్యాపారం చేయడం కోసం ఇసుక వ్యాపారులతో చేతులు కలిపాడని ఇసుక బంద్ అయ్యేసరికి ఎమ్మెల్యే పై బురద జల్లె కుట్ర జరుగుతోందని నియోజకవర్గ ప్రజలు గమనించాలని అన్నారు. ఎక్కడో ఉండి సోషల్ మీడియాలో మాట్లాడే అంజయ్య అడ్డగూడూరు ప్రెస్ మీట్ పెట్టేదమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలపార్టీ అద్యక్షులు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, లక్ష్మీ దేవికాల్వ గ్రామస్తులు బండి విజయ్, పన్మటి బిక్షం, బండి భద్రి, చేతాళ్ళ ప్రవీణ్, కన్నెబోయిన రాజు, మామిండ్ల నర్సయ్య, ఇరుగు జంపి, ధర్మారం గ్రామస్తులు లాదినేని నాగయ్య, కత్తుల రమేష్, బాగ్యరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు కల్పించని యాజమాన్యాలపై చర్యలేవి?



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** కనిస వేతనాలు అమలు చేయకుండా కాసులు దండుకుంటు కార్మికుల జీవితాలతో చలగాటమాడుతున్న పరిశ్రమ యాజమానలపై చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ బోయ రాంచంధర్, ఐఎన్‌టియుసి చౌటుప్పల్ మండల బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, రామన్న పేట మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణా రాష్ట్ర మినిమమ్ వేజెస్ కమిటీ చైర్మన్ జనక్ ప్రాసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మినిమమ్ వేజెస్ కమిటీ చైర్మన్ త్వరలో పరిశ్రమలు సందర్శించి సమగ్ర విచారణ చెపడతానని కార్మికులకు తగిన న్యాయం చెపడతానని కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## జానపద వృత్తి కళాకారుల సమస్యలు పట్టవా?

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారం కై చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు పిలుపునిచ్చారు. కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని శుక్రవారం ఆయన భూదాన్ పోచంపల్లి మండలంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు రూ.5000 పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలోనీ జానపద వృత్తి కళాకారు కళాకారులైన చందు,యక్షగానం,కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించిప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, బుగ్గ లక్ష్మ య్య పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన కన్వీనర్‌గా గడ్డం పాండు రంగం, కో కన్వీనర్‌గా చుక్క రజినీ కాంత్, కోట రమేష్ ఎన్నికయ్యారు.

## 1971 ఎన్నికలలో అవినీతికి పాల్పడి గెలిచిన ఇందిర




**ప్రజాపక్షం/భువనగిరి :** 1971 జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధీ అవినీతికి పాల్పడి గెలిచిందని మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ తెలిపారు. ఇందిరా కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్, ఎమర్జెన్సీ వ్యతిరేక కార్యక్రమం కన్వీనర్ పట్నం కపిల్ అధ్యక్షతన జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద అవగాహన సభా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ మాట్లాడుతూ అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పు ఇవ్వగా అధికార దాహంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా అత్యవసర పరిస్థితులు సృష్టిస్తూ ఎమర్జెన్సీ విధించినట్లు చెప్పారు. ప్రశ్నించిన వారిని, ఎదురు తిరిగిన వారిని జైల్లో వేస్తూ నియంతల వ్యవహరించిన ఇందిరా కాంగ్రెస్ శకం పతనం ప్రారంభమై రాహుల్ శకం తో ముగుస్తుందని తెలిపారు. మరువము ఆ చీకటి రోజులు జూన్ 25 రాజ్యాంగ హత్య దినంగా భారతీయ జనతా పార్టీ ఎమర్జెన్సీ కారణమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ గాడుతూ ప్రజల్లోకి తీసుకెళ్తుందని అన్నారు. ఎడ్ల నారాయణ రెడ్డి, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, వెల్దుర్తి హరినాథ్, దొంత వెంకటేష్, గాదె సత్యనారాయణ, నర్ల నర్సింగారావు, గుండు బిక్షపతి, వి.మోహన్‌లకు ముఖ్య అతిథితో సన్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉట్కురి అశోక్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, వేముల అశోక్, పోతంశెట్టి రవీందర్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, నర్ల నర్సింగ్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మాయా దశరథ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సుర్వి శ్రీనివాస్, డి లక్ష్మీ నారాయణ, బుర్ర రాకేష్, నీలం రమేష్, ప్రధాన కార్యదర్శులు రాళ్ల బండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, ఉపాధ్యక్షులు ఊదరి లక్ష్మి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కార్యదర్శులు ఇండ్ల సత్యవతి, గుల్లన తిరుమలేష్, కొలిచెలిమ మల్లికార్జున్, రత్నపురం శ్రీశైలం, మంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజు వసూళ్లపై చర్యలేవీ?



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా కేంద్రం లో అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లి తండ్రులను మానసిక క్షోభకు గురి చేస్తున్న విద్యా సంస్థ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లాలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో మండల విద్యా శాఖాధికారికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో అడ్డు అదుపు లేకుండా అధిక మొత్తంలో ఫీజులు తల్లిదండ్రుల నుండి కర్కశంగా వసూలు చేస్తూ వారిని మానసిక క్షోభకు గురి చేస్తూ వారి రక్తం త్రాగుతున్నారని విమర్శించారు.. అదేవిధంగా కొన్ని పాఠశాలలు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని, కొన్ని పాఠశాలలు ఒక అనుమతి మీద 4,5 పాఠశాలలు నడిపిస్తున్నారని అటువంటి వాటిమీద ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవట్లేదని తెలిపారు. పట్టణంలో దాదాపు 60శాతం పాఠశాలలు అగ్నిమాపక శాఖ అనుమతి తీసుకోలేదని ఈ విషయం మీద ఆధారాలతో సహా ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని ఆరోపించారు. వారం,పది రోజుల్లో చర్యలు తీసుకోకపోతే జూలై 2వ వారంలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం తో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జెట్టి శివ కుమార్,వెంకటేశ్వర్లు,మహేష్,సాయి తదితరులు ఉన్నారు.

## రుణాలు సకాలంలో పొందాలి



**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** మహిళా సంఘాల సభ్యులు రుణాలను సకాలంలో పొంది మహిళా సాధికారత కోసం పనిచేయాలని ఏపీఎం భాషపాక చంద్రశేఖర్ అన్నారు. డీఆర్‌డీవో అధికారుల ఆదేశాల మేరకు లోన్ రికవరి డ్రైవ్‌ను శుక్రవారం మండలంలోని మాచనపల్లి, గోపాలపురం గ్రామాల్లో నిర్వహించి స్త్రీనిధి బకాయి పడిన మహిళా సంఘాల సభ్యుల ఇంటింటికి తిరిగి రికవరి చేశారు. మాచనపల్లి గ్రామంలో రూ.1,94,600, గోపాలపురం గ్రామంలో 2,44,313 రికవరి చేసి మాట్లాడారు. స్త్రీనిధి బ్యాంక్ రుణాలను ప్రతి ఒక్కరు సకాలంలో పొంది, తిరిగి సకాలంలో చెల్లించాలని సూచించారు. స్వాగత్‌రావు, నాగయ్య, సైదులు, ఉమామహేశ్వరి, అరుణ, మహేందర్, పార్వతమ్మ తదితరులు ఉన్నారు.

## నాణ్యత ప్రధానం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదేవి ప్రసాద్ ఉడిపి వెజ్ హోటల్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, నాయకులు బండా సాగర్‌రెడ్డి,సట్టుసత్తయ్య, దూదిమెట్ల వెంకన్న,సత్యనారాయణ, సమ్మద్,నర్సింహ్మా, సంపత్, రాదారపు విజయలక్ష్మి , స్రవంతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెకు గ్రామీణ బంద్‌లో సిపియం శ్రేణులు మద్దతుగా పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాలుకందాల ప్రమీల , జిల్లా కమిటి సభ్యులు జిల్లా నగేష్, బొజ్జ చిన్న వెంకులు, రాజకొండ వెంకన్న, శంకరయ్య, బయ్యన్న, సరోజ , మల్లయ్య,కార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పసుపులేటి

**ప్రజాపక్షం/ నిడమనూరు:** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా మండల పరిధి సూరేపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి సైదయ్య నాయుడును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య శుక్రవారం నియామక పత్రం అందజేశారు, పసుపులేటి సైదయ్య నాయుడు గతంలో మండల పరిధి వెనిగండ్ల సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారు. ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేస్తానని తనకు బాధ్యతలు అప్పగించిన అధ్యక్షుడు దేవయ్యకు ప్రధాన కార్యదర్శి జివిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అవాస్తవ ప్రచారం చేస్తే సహించం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని ఆసంఘం జిల్లా నాయకులు పల్లి అంజన్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి రాబోయే కొత్త కమిటీల ఏర్పాటుపై,పార్టీ కార్యకర్తలతో చర్చలు జరిపారని తెలిపారు.ఈ కార్యక్రమం నాటికి, కొంత మంది వేరే వర్గాలకు చెందిన నాయకులు, అనవసరమై న అవాస్తవమైన ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల పార్టీకి అప్రతిష్ట కలిగించడమే కాకుండా, కార్యకర్తల మధ్య అపోహలు, గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు.

# విషయ పరిజ్ఞానం పెంచుకుని మాట్లాడు..



**ప్రజాపక్షం/ హాలియా:** మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విషయ పరిజ్ఞానం పెంచుకొని మాట్లాడితే బాగుంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం హాలియా మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పై చేసిన అసందర్భ అసత్య ఆరోపణలు సరికావని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒక రౌడీల వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భగత్ ఆరోపించడం ఆయనకు విషయ పరిజ్ఞానం ఏమేర ముందు స్పష్టమవుతుందని చెప్పారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తండ్రి మాజీ మంత్రి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఈరోజు రాష్ట్రానికి ఒక సలహాదారుగా ఉపయోగపడుతున్నారని అలాంటి వ్యక్తి తన కొడుకుకి సలహాలు ఇవ్వడం తప్పు కాదని వివరించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందంటే కేవలం జానారెడ్డి తోనే సాధ్యమైందని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఆశ పెట్టి ప్రజలని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అర్హత లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్న ఘనత తమదని చెప్పారు. తండ్రి చనిపోతే ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిన భగత్‌కి నాగార్జునసాగర్ ని యోజకవర్గంపై కించిత్తు కూడా అవగాహనలేదని ఆరోపించారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఖ్యాతి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఇది గుర్తుంచుకొని మాట్లాడాలన్నారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కాకునూరు నారాయణగౌడ్, ఎడవల్లి నరేందర్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజా రమేష్, మజాహర్, నకిరేకంటి సైదులు, పాండు నాయక్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**ప్రజాపక్షం/చౌటుప్పల్:** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలో అనారోగ్యంతో భాధపడుతున్న గంజి శివ జ్యోతి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కు రూ.51 వేలను శుక్రవారం లక్కారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో మునుగోడు కాంగ్రెస్ సమన్వయ కర్త, ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజుగౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ చేతుల మీదుగా లబ్ది దారుని కుటుంబ సభ్యులకుఅందజేశారు. కాంగ్రెస్ యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, కొయ్యలగూడెం గ్రామ శాఖ అ ధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్, ఎర్రగుంట నరసింహ, ఏల మురళి, పొట్ట బత్తిని పురుషోత్తం పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుండి దరఖాస్తు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అవుట్సోర్సింగ్ సేవలను అందించటానికి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము, నల్లగొండలో ఎమ్‌పానెల్ అయినటువంటి ఆసక్తి గల ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుండి దరఖాస్తులు అహ్వానించ బడుచున్నవి అవుట్సోర్సింగ్ ఏజెన్సీ లను కలెక్టర్ సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయబడును. ధరఖాస్తుదారులు రూ. 500 దరఖాస్తు రుసుము (దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదు) తో తమ యొక్క దరఖాస్తులను జూలై 5 సాయంత్రం 4 గంట లోగా నల్లగొండఉపాధికల్పనకార్యాలయములో సమర్పించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ తెలిపారు.

## భద్రత పరికరాలతోనే నియంత్రణ

**ప్రజాపక్షం/నాంపల్లి:** విద్యుత్ శాఖ పనుల్లో సిబ్బంది భద్రత పరికరాలను వాడి ప్రమాదాలను నివారించాలని నాంపల్లి ఏడీఈ సాగర్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని ఏడీ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో కలిసి విద్యుత్ భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు సిబ్బంది విద్యుత్ వినియోగంలో పనిలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏఈ శివ ప్రసాద్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ బిక్షం, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గర్భిణీలు అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో రేఖల మమత అన్నారు. శుక్రవారంపట్టణంలోని సుభాష్‌నగర్2లో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే అంగన్‌వాడి కేంద్రంలో పేరు నమోదు చేయించుకోని ప్రతి రోజు కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య లక్ష్మి భోజనాలకు హాజరవ్వాలి. సూపర్‌వైజర్ కె.నాగమణి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడి టీచర్లు నర్మద, చిన్నమ్మ, లత, ఆశాల వర్కర్ అనిత ఉన్నారు.

## నేత్రదాన అవగాహన కేనోపి ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్గొండ వచ్చే నిర్వహించబడ్డ యువ వికాస్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ ఇంపాక్ట్ లీడర్ గంప నాగేశ్వర రావు, సుదర్శన్ నేత్రదాన అవగాహనాన్ని పెంచడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కెనోపి ను డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ లయన్ మదన్ మోహన్, లయన్ డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు సమక్షంలో ఆవిష్కరణ చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ వినూత్న రీతిలో నేత్ర దాన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ చైర్మన్ కె.వి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు గారిని అభినందించారు. ఇప్పటివరకు తాను ఎన్నో ప్రాంతాలలో పర్యటించానని ఎంతోమందిని ప్రభావితం చేసి వారు ఉన్నత మార్గాలలో ప్రయాణించే విధంగా తోడ్పాటు చేశానని కానీ ఇటువంటి కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా చూస్తున్నానని వీటి ద్వారా నేత్ర ధారణ అవగాహన పెరగాలని ఆకాంక్షించారు.ఇప్పటివరకు 139 మంది స్వర్గస్తులైన వారి నుండి వీరి కుటుంబ సభ్యులు అనుమతితో 278 కార్నియా అను కంటి పనులను సేకరించడం ద్వారా 278 మందికి పైగా కార్నియా అంధులకు కంటిచూపును అందించగలిగామని డాక్టర్ పుల్లారావు తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు నిమ్మల పిచ్చయ్య, అశోక్ ఎర్రమాద, శ్రీనివాస్ ఎర్రమాద, ఆదినారాయణ, ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ బచ్చలకూర జానీ, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత గల ధాన్యానికే మద్దతు ధర

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ :** వ్యవసాయ సీజన్లో ధాన్యం పండించిన రైతులకు ఎదురయ్యే ప్రధాన సమస్య దాన్యం లో తేమ శాతం ఎక్కువగా ఉండడం. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందేందుకు అవకాశం ఉంటుందనిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తిప్పర్తి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సంచార గ్రైన్ డ్రయర్ యంత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అవగాహన లోపం ధాన్యం వెంటనే మార్కెట్ కు తరలించాలనే ఆత్రుతతో రైతులు పంట కొత తర్వాత ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కు తరలించడం వల్ల తేమశాతం ఎక్కువగా ఉండడం వల్ల ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లా యంత్రాంగం 2 మొబైల్ గ్రైన్ డ్రయర్లను ఒక్కోటి 14 లక్షల 40 వేల రూపాయల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగింది. తాత్కాలికంగా వీటిని ఒకటి తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మరొకటి మిర్యాలగూడ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ ,మార్కెటింగ్ సెక్రెటరీ శ్రీధర రాజు,తిప్పర్తి తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

### ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు

చెరువులు,కుంటలలో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చెరువులు, కుంటల్లో ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.శుక్రవారం ఆమె ఉదయాదిత్య భవన్లో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లతో జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల ఆక్రమణలపై కమీక్ష నిర్వహించారు.గతంలో జరిగిన ఆక్రమణలను తక్షణమే అరికట్టాలని, కొత్తగా ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మిర్యాలగూడ డివిజన్లో ఇరిగేషన్ చెరువులకు సంబంధించి సర్వే ను త్వరితగతిని పూర్తి చేసి,జియా కోఆర్డినేటర్స్ తయారుచేసి ఒక మోడల్ డివిజన్ గా తయారు చేయాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి పర్వతీశ్వరరావు,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి సుజాత, తహసిల్దారులు హాజరయ్యారు.

## మదర్ డెయిరీ సీతారాంపురం గ్రామ చైర్మన్‌గా సోమిరెడ్డి

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామ మదర్ డెయిరీ చైర్మన్‌గా మలిపెద్ది సోమిరెడ్డిని శుక్రవారం డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ సోమిరెడ్డి మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను రైతులకు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని, రైతులకు సబ్సిడి ద్వారా దానా సంచులను, పశువులకు మందులు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని, పాల బిల్లులు సకాలంలో అందే విధంగా చూస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మి ర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా జి.శ్రీనివాస్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా కమిషనర్ల బదిలీల్లో భాగంగా హైద్రాబాద్ జీహెచ్ఎంపీలో జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆయన మిర్యాలగూడకు వచ్చారు. ఇప్పటివరకు మిర్యాలగూడలో కమీషనర్‌గా పనిచేసిన ఎండి.యూసుఫ్ హైద్రాబాద్ మున్సిపల్ పరిపాలన డైరెక్టరేట్‌లో రిపోర్ట్ చేశారు. ఆయనకు పోస్టింగ్ ఇవ్వలేదు. బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల, ప్రజాప్రతినిధుల, అధికారుల సహకారంతో అభివృద్ధి సంక్షేమ పనులు చేస్తానన్నారు.

## పంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టు



**ప్రజాపక్షం/గుండాల:** ఛలో పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన పంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జీపి యూనియన్ మండల అధ్యక్షులు పరశురాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని,జీపి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పిఎఫ్ సౌకర్యం కల్పించి, ప్రమాద బీమాను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు ఇటికాల పరశురాములు, మారోజు నర్సింమాచారి, గిరిబాబు, భాషా, యాదయ్య, మల్లేష్, ఇందిరా, మరియమ్మ, పద్మ, మల్లయ్య, సూరి, సామోలు ఉన్నారు.

## సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా హనుమంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా సిహెచ్ హనమంత్‌రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సెక్రటేరియట్ నందు ఎస్‌వోగా పనిచేసి ప్రమోషన్‌పై సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారన్నారు.ఇక్కడ పనిచేసిన బి.శ్రీనివాస్‌కమిషనర్‌అండ్‌డైరెక్టర్‌కార్యాలయంలో రిపోర్టు చేశారు.

## ఇందిరమ్మ పేరిట ఇల్లు కట్టించడం అభినందనీయం



**ప్రజాపక్షం/మునుగోడు:** కాంగ్రెస్ ప్రభు త్వం ఇండ్లులేని ప్రతినిరుపేదకు ఇందిరమ్మ పేరు తో ఇల్లు కట్టించడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఎలగలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ సురిగి చలపతి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాష్,పంచాయతీ కార్యదర్శి కే అనిత, కొమ్ము ప్రభాకర్, తీర్పారి రామచంద్రం,కొమ్ముయాదయ్య, తీర్పారి యాదయ్య, తీర్పారి స్వామి, తీర్పారి అంజయ్య, తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయండి

**- పోలీసుకమిషనర్ సునీల్‌దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11ను విజయవంతం చేయాలని పోలీసుకమిషనర్ సునీల్‌దత్ అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీసుకమిషనర్ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ఆపరేషన్ ముస్కాన్ నిర్వాహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి పునరావాసం కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తాంగా బృందాలుగా ఏర్పాడి వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో తనిఖీలు చేసి పిల్లలు ఎక్కడైనా పనులు చేస్తున్నట్లు గుర్తిస్తే సంభందిత పరిశ్రమలు, సముదాయాల యజమానులు, నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. తనిఖీలలో పిల్లలు ఉన్నట్లు గుర్తిస్తే వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100, 1098 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళిక ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. పిల్లలు పనిచేసే హోటళ్లు, మెకానిక్ షాప్‌లు, గోదాములు, దుకాణాలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గత ఏడాది 79 మంది బాలకార్మికులను గుర్తించి వారిని వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదే తరహాలో ఈ ఏడాది ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం చేపట్టి 53 మందిని వెట్టి చాకిరి నుంచి రక్షించి 44 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. మరో 9 మందిని రెస్క్యూ హోంకు తరలించినట్లు సిపి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు, డిఈఓ సత్యనారాయణ, కార్మికశాఖ డిప్యూటి కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణశాఖ అధికారిణి టి.విష్ణువందన, ఆరోగ్యశాఖ నోడల్ అధికారిణి డాక్టర్ చందన, బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అనిత, ఇన్స్‌స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా అండర్ డ్రైనేజి పనులు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సి పాల్టీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని బిజెపి పార్టీ నాయకులు విమర్శించారు. శుక్రవారం మున్సిపాల్టీ పరిధి లోని 16వ వార్డు లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను బిజెపి పార్టీ నాయకులు పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని, పైపుల కోసం తీసిన గుంటల పూర్తిగా పూడ్చకుండా వదిలివేయటం వల్ల వర్షానికి నీళ్లు చేరి ఆ గుంతల్లో ప్రజల పడ్డ సంఘటనలు జరగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ ఒక రోడ్డు పూర్తి చేసిన తర్వాతే మరో రోడ్డుపై పనులు చేయకుండా ఇష్టమొచ్చినట్లు రోడ్లన్ని తవ్వుతున్నారని ఆరోపించారు. దీనిపై మున్సిపల్ కమీషర్ స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు సక్రమంగా జరిగేలా చర్యలుతీసుకోవాలని వినతి పత్రాన్ని అందచేసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు శివరాజ్ సుమంత్, గడ్డం శ్రీహరిచౌదరి, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణకార్, పాపట్ల రమేష్, మండల నాయకులు పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ, దోర్నాల రవీందర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇందిరమ్మ గ్రామ కమిటీలు : సుంకర సుధాకర్**






**ప్రజాపక్షం/వైరా:** ఇందిరమ్మ పేరుతో గ్రామ వార్డు కమిటీల వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గండగలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు ఇవ్వాలని స్థానిక మున్సిపాలిటీ వద్ద ఆందోళన నిర్వహించారు. ఇళ్లు లేక కిరాయికి ఉంటున్న ఇళ్లు ఇవ్వలేదు. ఇందిరమ్మ కమిటీ పేరుతో వాళ్లు ఇష్టం వచ్చిన వాళ్ల పేర్లు పెట్టి లిస్ట్ ఇచ్చారు. ఇచ్చిన లిస్టు ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేశారు. కాని గ్రామంలో ఇళ్లు లేని పేదలు ఎంతమంది ఉన్నారు. వాస్తవంగా అర్హులు ఎవరు అనేది అధికారులు సర్వే చేయాల్సి ఉందని సుంకర సుధాకర్ అన్నారు. ఇందిరమ్మ కమిటీ వాళ్లు ఇచ్చిన పేర్లు వారికి మంజూరు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు నెలల నుండి ఇందిరమ్మ ఇళ్లు ఇసుత్నా్నమని పాలకవర్గాలు చెబుతున్నాయి. వర్షాకాలం ఖరీఫ్ సీజన్‌లో ఉన్న గుడిశను పీకేసి గ్రామీణ ప్రాంతంలో కిరాయికి ఇళ్లు లేక ఆషాడ మాసం పేరుతో ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేని సమయంలో ఇళ్లు మంజూరు చేసి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంది రాజకీయాలకు అధికంగా ఇళ్లు మంజూరు చేసి అర్హులైన అందరికి ఇళ్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, గుమ్మా నర్సింహారావు, కామినేని రవి, పల్లెబోయిన కృష్ణ, పల్లెబోయిన వెంకటేశ్వరరావు, చింతయ్య, రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, కిన్నెర మోతి, గొర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో మౌలిక వసతులకు రూ.4కోట్లు మంజూరు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో నూతనంగా నిర్మించిన వందపడకల ఆసుపత్రిలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4కోట్లు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర పట్టణంలో 30పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క గత ప్రభుత్వంలో పట్టుబట్టి రూ.34కోట్లు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది, మౌలిక వసతుల ఏర్పాట కోసం ఈ నిధులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి కట్టుబడి పనిచేస్తుందని, మధిరలోని వందపడకల ఆసుపత్రిలో మౌలిక వసతులకు రూ.4కోట్లు మంజూరు చేసిన మల్లు భట్టివిక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన అధ్యక్షులు తూమాటి నవీన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దంపా వెంకటేశ్వరరెడ్డి, చిలువేరు బుచ్చి రామయ్య, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, నిడమానూరు వంశీకృష్ణ, రామారావు, లక్ష్మారెడ్డి, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు

**-సంవత్సరాల తరబడి ఉన్నవారికి ఇళ్లు లేవు**
**-వాసిరెడ్డి రవి, అయినాల కనకరత్నం**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని గ్రామంలో లేకుండా ఎక్కడ నుంచో వచ్చి ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేస్తున్నారని, నిజమేనా నిరుపేదలకు న్యాయంజరగడం లేదని సిరిపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి రవి, అయినాల కనకరత్నం అన్నారు. శుక్రవారం వైరా మండల పరిషత్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి స్థానికంగా ఉంటున్న ముస్లీంలకు ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇళ్లలో చోటు లభించలేదని ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని, అదేవిధంగా దళితుల్లో కూడా నిరుపేదలు ఉన్నారని వారికి న్యాయం జరగలేదని కేవలం ఇందిరమ్మ కమిటీ పేరుతో వారికి నచ్చిన వారికే ఇళ్లు పేర్లు వ్రాసి ఇస్తున్నారని, అర్హత లేకపోయినా కూడా ఇళ్లు ఇవ్వడం లేదని వారు ప్రశ్నించారు. ఇందరిమ్మ ఇళ్లు నిజమైన లబ్దిదారులకు అందకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించడంతో పాటు తహశబుల్దార్, ఎంపిడివోకు వివరించడం జరిగిందని అన్నారు. గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి ఉన్న స్థానికులకు ఇళ్లు లేక ఒకే ఇంట్లో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని అలాంటి అర్హులను కూడా గుర్తించకుండా ఎక్కడి నుంచో బయట నుంచి వచ్చి ఉన్నవాళ్లకు ఇళ్లు కేటాయిస్తున్నారని ఇది పద్ధతి కాదని, ప్రభుత్వం చెఇప్పన నిబంధనలు ఏమిటి? ఇక్కడ జరుగుతున్న ఎంపిక నిబంధన ఏమిటని వాళ్ళు ప్రశ్నించారు. అధికారులు పూర్తిగా కాంగ్రేస్ పార్టీ నాయకులు చెప్పిన విధంగానే ఎంపిక చేస్తున్నారు తప్ప వాస్తవ పరిస్థితులను పరిశీలించి సర్వే చేసి నిజమన లబ్దిదారుల ఎంపిక చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు వివరించారు.

# కార్మికులు సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వ్యవసాయ కూలీలు, మధ్యాహ్న భోజనం కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు పెరగటంతో సామాన్యుల బ్రతుకు దుర్భరంగా మారిందన్నారు. ధరల తగ్గించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఇందిర ఆత్మీయ భరోసా రూ.12 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జులై 4న కొణిజర్లలో జరుగుతాయని, ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు తాటి వీరభద్రం, పరస రాజు కుమారి, పాలకుర్తి వీరయ్య, రాజశేఖర్, తాటి చిన్న వీరభద్రం, తాటి రాజమ్మ, కలపాల వెంకటేశ్వరావు, సిద్దెనపల్లి రాంబాబు, మడకం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరి వెదజల్లే తీరును పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం దాచాపురం గ్రామంలో శుక్రవారం నేరుగా వరి విత్తనాలు జల్లుతున్న పొలాన్ని వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు కరుణశ్రీ అదేవిధంగా మండల వ్యవాయ అధికారి మయాన మంజుఖాన్ వరి వెదజల్లే తీరును పరిశీలించడం జరిగింది. వరి వెదజల్లే పద్ధతి వలన అనేక లాభాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. రైతుకి కూలీల ఖర్చు తగ్గడే కాకుండా రైతుకి లాభదాయకంగా ఉంటుందని చెప్పడం జరిగింది. ప్రతి రైతు వెదజల్లే పద్ధతిని ఎంచుకొని లాభసాటి వ్యవసాయ చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సపవట్ సైదులు, రైతులు గూడూరు కృష్ణారెడ్డి, శేషిరెడ్డి, అయిలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యకాస మండల మహాసభను జయప్రదం చేయండి

**-సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు**

**ప్రజాపక్షం/చింతకాని :** శనివారం రామకృష్ణాపురం గ్రామంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ ను జయప్రదం చేయాలని సీపీఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు కోరారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి , కొండపర్తి గోవిందరావుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, వ్యకాస జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు తో పాటు జిల్లా నాయకులు హాజరవుతారని ఈ సభలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులను సంఘటితం చేసి పోరాటాలు నిర్వహించుటకు అనేక పోరాటాల రూపకల్పనకు చర్చించవచ్చని ఈ మహాసభకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు.